**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్**

**తిరుపతి**

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ కుంకు మునస్వామినాయుడు
తండ్రి కుంకు వెంటప్ప నాయుడు
కుందేటివారిపల్లి, పాకాల సబ్‌డివిజన్ పరిధి
పంటపలెల్లె పంచాయితీ, పాకాల మండలం
తిరుపతి జిల్లా - 517 112
ఫోన్ నెం. 9966890591

లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 37 /డి.నెం. 64 / 24, తేది. 17 -01-2024

ఆర్యా,

**విషయము :** 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ కుంకు మునస్వామి నాయుడు తండ్రి కుంకు వెంకటప్పనాయుడు, తిరుపతి జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక :** కుంకు మునస్వామి నాయుడు తండ్రి కుంకు వెంకటప్పనాయుడు, తిరుపతి జిల్లా వారి లేఖ తేది. 04-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై కుంకు మునస్వామి నాయుడు తండ్రి కుంకు వెంకటప్పనాయుడు, తిరుపతి జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

1) ప్రస్తుతము అమలు చేస్తున్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు అమర్చుచున్న స్మార్ట్ మీటర్ల ధరల వ్యత్యాసాన్ని, దోపిడీని నివారించి వినియోగదారుని కాపాడవలెయునని కోరుచున్నాను.

జ) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చుతున్న స్మార్ట్ మీటర్‌లను కొనుగోలు చేయుటకు ఎపి ఇప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ పోటీ బిడ్డింగ్ నిర్వహించి బిడ్డర్‌ను ఎంపిక చేయడం జరిగినది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు అమర్చుచున్న స్మార్ట్ మీటర్‌ల ధరలు ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువగా ఉండుటకు గల కారణాలు ఆంధ్రప్రదేశ్‌లో క్రింది పరికరాలను అదనముగా అందించబడుచున్నవి.

➢ యస్‌యమ్‌సి బాక్స్ వాతావరణ పరిస్థితులైన వర్షము, మంచు, అధిక ఉష్ణోగ్రత తదితరాల నుంచి మీటర్ మరియు అనుబంధ పరికరాల రక్షణ.

- యమ్‌సిసిబి అధిక కరెంటు, ఫాల్ట్ ప్రొటెక్షన్ తదితర లక్షణాలు కలిగి ఉంటుంది.
- ఎల్‌టి షంట్ కెపాసిటర్‌లు: పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల, వోల్టేజి రెగ్యులేషన్, ఎనర్జీ ఎఫిషన్సీ తదితరాలను అందిస్తాయి.
- ఎర్తింగ్ : వినియోగదారు మోటార్, స్మార్ట్ మీటర్ తదిదరాలకు రక్షణ కల్పిస్తుంది.
- వాతావరణ రక్షక ట్విన్‌కోర్ వైర్‌లు.

ఈ అనుబంధ పరికరాలు అదనముగా అందించుట వలన ఇతర రాష్ట్రాలలోని ధరలతో ఆంధ్రప్రదేశ్ లోని ధరలతో సరిపోల్చలేము.

వ్యవసాయమునకు స్మార్ట్ మీటర్‌ల అమరిక ధరను ప్రభుత్వమే భరించుచున్నందువలన వినియోగదారునిపై ఎలాంటి భారము లేదు.

2) విద్యుత్ చార్జీలు పెంచిన విద్యుత్ బిల్లుల నుండి (వరుసగా) తగ్గించి వినియోగదారుని కాపాడాలి.

జ) ఎఫ్‌పిపిసిఏ తదితర చార్జీలు పెరుగుచున్న ఖర్చులకు అనుగుణంగా విధించబడుతున్నవి. అందువల చార్జీలు తగ్గించవలెనను అభ్యంతరదారు వాదన సమర్థనీయం కాదు.

3) వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లకు 10 హెచ్.పి. వరకు సోలార్ ద్వారా పూర్తి ఖర్చును ప్రభుత్వమి భరించి సరఫరా చేయవలయను.

జ) ప్రభుత్వ పరిధిలోని అంశము.

4) వ్యవసాయ విద్యుత్ సర్వీసులను నిరీక్షణ లేకుండా తక్షణమే మంజూరు చేయవలెను.

జ) వ్యవసాయ విద్యుత్ సర్వీసు కనెక్షన్ మంజూరు కోసం దరఖాస్తుదారు నిబంధనల ప్రకారము రొక్కమును చెల్లించిన తదుపరి సర్వీసులకు విడుదల చేయడం జరుగుచున్నది.

5) వ్యవసాయమునకు పగటిపూట 9 గంటలు విద్యుత్ సరఫరా చేయునట్లు తగువైన ఆదేశాలను ఇవ్వవలయునని కోరుచున్నాను.

జ) వ్యవసాయమునకు పగటి పూట 9 గంటల విద్యుత్ సరఫరాకై ఆదేశాలు ఇవ్వబడినవి.

6) గృహ వినియోగదారులైన దారిద్రరేఖకు దిగువున ఉన్న అన్ని వర్గాల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితముగా విద్యుత్ సరఫరా చేయవలెయును.

జ) ఇది ప్రభుత్వ పరిధిలోని అంశము.

7) ఏదేని విపత్తులు సంభవించినపుడు కాలయాపన లేకుండా కరెంటును పునరుద్ధరించేందుకు తగువైన సిబ్బంది, పరికరములు, వాహనములు సిబ్బందికి కావలసిన ప్రాణ రక్షణ పరికరములును ఏర్పాటు చేయవలయును.

జ) విపత్తులు సంభవించినపుడు పునరుద్ధరణకు అవసరమైన సిబ్బంది, పరికరములు, వాహనములు, తదితరములు ఏర్పాటు చేయబడుచున్నది.

8) నాకు వ్యక్తిగతముగా విన్నవించుకొనుటకు తిరుపతి బహిరంగ విచారణ సమయములో 15 నిమిషములు కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

జ) గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25 నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణను వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా ఎపిఇపిడిసిఎల్ / విశాఖపట్టణం నుండి తేది.29-01-2024, 30-01-2024 మరియు 31-01-2024 వరకు అన్ని డివిజినల్ ఆఫీసులలోను మరియు సూపరింటెండింగ్ ఇంజనీరు / ఆపరేషన్ కార్యాలయములలో జరుపబడును. కావున మీరు పై తేదీలలో ఏదేని పైన తెలిపిన కార్యాలయములనందు వీడియో కాన్ఫెరెన్స్‌లో పాల్గొని మీయొక్క సలహాలు / అభ్యంతరములను గౌరవ కమీషన్‌కు తెలుపగలరు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1.** ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), **11-4-660, 4** వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు